ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
మంగళవారం 6 మే 2025
www.prajaswaramdaily.com
4 pm

# ఉగ్రదాడి బాధిత కుటుంబానికి రాహుల్ పరామర్శ

హరియాణా : పహల్గాం ఉగ్రదాడిలో కన్నుమూసిన నేవీ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ కుటుంబాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరామర్శించారు. హరియాణాలోని నర్వాల్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. హరియాణాకు చెందిన వినయ్- హిమాన్షి వివాహం ఏప్రిల్ 16న జరిగింది. 19న విందు నిర్వహించారు. అనంతరం భార్యను తీసుకొని జమ్మూకశ్మీర్‌కు హనీమూన్‌కు వెళ్లారు. తొలుత హనీమూన్ కోసం యూరప్ వెళ్లాలని నిర్ణయిం చుకున్న ఈ నవ జంట.. తమ వీసాలు రిజెక్ట్ కావడంతో జమ్మూకశ్మీర్‌కు వచ్చింది. ఉగ్రదాడితో ఆమె కలలన్నీ కల్ల లయ్యాయి. పెళ్లై వారం కూడా గడవక ముందే.. తన కళ్ల ముందే జీవచ్ఛవంలా మారిన భర్తను చూసి హతాశురాలైంది. అంత్యక్రియల సమయంలో భర్తకు సెల్యూట్ చేస్తూ ఆమె రోదించిన తీరు ప్రతిఒక్కరిని బాధించింది.

మరోవైపు పహల్గాం దాడి నేపథ్యంలో ఒక వర్గం వారిని టార్గెట్ చేసేలా వ్యాఖ్యలు చేయొద్దంటూ నర్వాల్ సతీమణి హిమాన్షి విజ్ఞప్తి చేయడంతో సోషల్ మీడియాలో పలువురు ఆమెను ట్రోల్ చేశారు. వారి చర్యలను మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. మహిళ గౌరవాన్ని కాపాడే దిశగా చర్యలు తీసు కునేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొంది.





# ఆర్టీసీ సమ్మె వాయిదా

మంత్రి పొన్నంతో జేఏసీ జరిపిన చర్చలు సఫలం

ఉద్యోగుల సమస్యలపై కమిటీ ఏర్పాటు

అందులో నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్ లకు చోటు

ఉద్యోగ సంఘాలతో చర్చించి పరిష్కారం

వారంలో నివేదిక

హైదరాబాద్: తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు తల పెట్టిన సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా పడింది. ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. నవీన్ మిత్తల్, లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్‌లతో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేయాలని ఇటీవల టీజీఎస్‌ఆర్టీసీ ఐకాస నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి వరకు చర్చలకు ఆహ్వానం రాకపోతే.. మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే సోమవారం భారీ కవాతు సైతం నిర్వహించారు. ఈ క్రమంలో తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా పడింది.

## రేవంత్‌రెడ్డి..
# అసమర్థ, దక్షతలేని సీఎం

ఆయన వ్యాఖ్యలతోనే తేలిపోయింది

రేవంత్ మాటలు రాష్ట్ర భవిష్యత్‌కు సంకటం

పాలన చేతకాదని కాడి కిందపడేశారు

తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా మాట్లాడితే సహించం

కేటీఆర్



హైదరాబాద్: సీఎం వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపంగా మారాయని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు.. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "బీఆర్ ఎస్ పార్టీని, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరించాం.. భరిస్తాం. తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా సీఎం మాట్లాడితే సహించేది లేదు. రేవంత్‌రెడ్డి అత్యంత అసమర్థ, దక్షతలేని సీఎం అని నిన్నటి వ్యాఖ్యలతో తేలిపోయింది. ఢిల్లీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలయ్యాయి. పరిపాలన చేతగాదని.. సీఎం రేవంత్‌రెడ్డి కాడి కిందపడేశారు" అని కేటీఆర్ విమర్శించారు.

## రాహుల్, ప్రియాంక గాంధీ
# ఇప్పుడు సమాధానం చెప్పాలి

ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటు

తెలంగాణలో ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో కాంగ్రెస్

హామీలు అమలు చేసే వరకు ఎమ్మెల్యేలను వదిలిపెట్టం

కేంద్రమంత్రులు అపాయింట్ మెంట్ ఇవ్వట్లేదనడం సరికాదు

కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్: ఎన్నికల్లో హామీ లిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్ట బోమని హెచ్చరించారు. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులె త్తేశారని విమర్శించారు. కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. రాష్ట్రానికి పెద్దగా భావించే ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గు చేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిం దిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడప లేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని దుయ్య బట్టారు.




# మినీ అంగన్వాడీ టీచర్లకు గుడ్ న్యూస్

అంగన్ వాడీగా పదోన్నతి

ఇద్దరికీ ఒకే తరహా వేతనం

హైదరాబాద్: తెలంగాణలో మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 3,989 మినీ అంగన్వాడీ టీచర్లకు అంగన్వాడీలుగా పదోన్నతి కల్పించింది. అంగన్వాడీ టీచర్లలాగే మినీ అంగన్వాడీలకు వేతనాలను వర్తింపజేయనున్నారు. ఏప్రిల్ నుంచి మినీ అంగన్వాడీ టీచర్లకూ రూ.13,650 చొప్పున వేతనం ఇవ్వనున్నారు. మినీ అంగన్వాడీ టీచర్లకు ఇప్పటి వరకు నెలకు రూ.7,800 జీతం ఇచ్చేవారు. ఉపాధి హామీ సిబ్బందికి 4 నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు రూ.62 కోట్లు విడుదలచేసింది. దీంతో 3,200 ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలకు వేతనాలు అందనున్నాయి.




# న్యాయవ్యవస్థలో పారదర్శకత

## సుప్రీం జడ్జీల ఆస్తుల వివరాలు వెబ్ సైట్లో

న్యూఢిల్లీ: న్యాయవ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే చర్యల్లో భాగంగా.. జడ్జీల ఆస్తుల వివ రాలను సుప్రీంకోర్టు సోమవారం వెల్లడించిన విషయం తెలిసిందే. న్యాయమూర్తులు స్వయంగా అందజేసిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్‌సైట్‌లో ఉంచినట్లు వెల్ల డించింది. దీని ప్రకారం.. వారి ఆస్తుల వివరాలు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కు రూ.55.75 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్, రూ.14,000 విలువైన షేర్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ.1.06 కోట్లు, రూ.1.2 కోట్ల జనరల్ ప్రావిడెంట్ ఫండ్, రూ.29,625 ఎల్ఐసీ మనీ బ్యాక్ పాలసీ వార్షిక ప్రీమియం, దక్షిణ ఢిల్లీలో ఫ్లాట్, కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో 2,446 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఓ అపార్ట్‌మెంట్, హిమాచల్ ప్రదేశ్‌లోని డల్హౌసీలో ఇల్లు ఉన్నాయి. చరాస్తుల్లో 250 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి, మారుతి స్విఫ్ట్ కారు ఉన్నాయి.

-తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బి.ఆర్.గవాయ్‌కి బ్యాంకులో రూ.19.63 లక్షల నగదు, రూ.5.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మహా రాష్ట్రలోని అమరావతిలో తన తండ్రి నుంచి వార



సత్వంగా వచ్చిన ఇల్లు, ముంబయిలోని బాంద్రా, ఢిల్లీలోని డిఫెన్స్ కాలనీల్లో అపార్ట్‌మెంట్‌లు, వ్యవసాయ భూములు ఉన్నాయి. ఆయన సతీమణి వద్ద రూ.29.70 లక్షల విలువైన ఆభరణాలు, రూ.61,320 నగదు డిపాజిట్ ఉన్నాయి.

- ఈ ఏడాది నవంబర్ 24న భారత ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సూర్యకాంత్‌కు చండీగఢ్‌లో ఒక ఇల్లు, పంచకులలో 13 ఎకరాల వ్యవసాయ భూమి, గురుగ్రామ్‌లో ఇంటిస్థలం, రూ.4.11 కోట్ల విలువైన స్థిర డిపాజిట్లు, 100 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు, మూడు విలువైన గడియారాలు ఉన్నాయి.

- జస్టిస్ కేవీ విశ్వనాథన్‌కు రూ.120 కోట్లకు పైగా పెట్టు బడులు, ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ డెవలప్‌మెంట్ ఏరియా, గుల్‌మోహర్ పార్క్‌లో పలు ఆస్తులు, తమి ళనాడులోని కోయంబత్తూరులో ఒక అపార్ట్‌మెంట్ ఉన్నాయి. 2010-11 నుంచి 2024-25 వరకు ఉన్న రూ.91.47 కోట్లకు పైగా ఆదాయపు పన్ను వివరాలను ప్రకటించారు.

వెబ్‌సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో ఇటీవల భారీ మొత్తంలో నగదు లభ్య మైందన్న ఆరోపణలు న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై అనుమానాలు రేపిన నేపథ్యంలో న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.